Z-41

**ENTRANCE EXAMINATION 2012**

## M.Phil. TELUGU

**Time: 2 Hours**

**Max. Marks : 75**

**HALL TICKET No.**

1. Enter your Hall Ticket Number in the appropriate space provided above and on the OMR answer sheet also without fail.

2. Candidates are prohibited from writing their names or any distinctive mark religious or any other type leading to disclosure of their identity in any part of their answer book or objective paper or OMR Answer Sheet.

3. Answers are to be marked on the OMR Answer sheet following the instructions provided thereupon.

4. There are 75 Objective type questions in this paper. All are compulsory to all. Each question is worth ONE MARK.

5. Hand over both the question paper booklet and OMR Answer sheet at the end of the examination.

6. No additional sheets will be provided. Rough work can be done in the question paper itself / space provided at the end of the booklet.

Z- 41

# UNIVERSITY OF HYDERABAD

## M.Phil. TELUGU : 2012

### OBJECTIVE TYPE QUESTIONS ( MARKS – 75)

క్రింది ప్రశ్నలకు ఒక్కొక్కదానికి నాలుగేసి ప్రత్యామ్నాయ సమాధానాలు ఉన్నాయి. వాటిలో ఒక్కటి సరియైన సమాధానం. దానిని O.M.R. షీట్ లో గుర్తించండి

1. '....... ఐహికాముష్మిక ద్విపద హేతువు' అని అన్న కవి ఎవరు

   A. వేమన B. పాల్కురికి సోమన C. నాచన సోమన D. అన్నమయ్య

2. 'సుడిగొని రాము పాదములు సోకిన ధూళి వహించి ఱాయి యేర్పడ నొక కాంత యయ్యెనట' అని అన్నవారు

   A. మొల్ల B. తిక్కన C. రంగనాథుడు D. కంకంటి పాపరాజు

3. సుకుమారుడు పాత్ర సృష్టికర్త

   A. పింగళి సూరన B. తెనాలి రామకృష్ణుడు C. శ్రీనాథుడు D. ధూర్జటి

4. ధాత్వర్థ ఫలాశ్రయం -

   A. కర్త B. కర్మ C. కరణం D. అధికరణం

5. కాలం నా కంఠమాల – అన్న కవి

   A. దాశరథి B. శేషేంద్ర C. సి. నా. రె. D. శ్రీ శ్రీ

6. 'అమలోదాత్త మనీష నేనుభయ కావ్య ప్రౌఢిఁ బాటించు శిల్పమునన్ బారగుఁడన్' – అని చెప్పుకొన్న కవి -

   A. నన్నెచోడుడు B. ఎర్రన C తిక్కన D. పాల్కురికి సోమన

7. సంగీత కళా రహస్యనిధి అని బిరుదు ఉన్న కవి

   A. కాకర్ల త్యాగరాజు B. అన్నమయ్య C. రామరాజ భూషణుడు D. అల్లసాని పెద్దన

8. సవరభాషకు వ్యాకరణం రాసినవారు -

   A. గిడుగు రామమూర్తి B. భద్రిరాజు కృష్ణమూర్తి C. చేకూరి రామారావు D. కోరాడ రామకృష్ణయ్య

9. ప్రాసయతి ఈ పద్యంలో వాడకూడదు -

A. సీసం B. కందం C. తేటగీతి D. ఆటవెలది

10. ద్విపదను రెట్టింపు చేస్తే ఈ పద్యం అవుతుంది

A. సీసం B. రగడ C. మత్తకోకిల D. తరువోజ

11. నా మనస్సులో కోరిక కలిగింది - ఇందులో మనస్సు ఏకారకం -

A. కరణం B. అధికరణం C కర్మ D. కర్త

12. 'ఆకాశపు టెడారిలో కాళ్ళుతెగిన ఒంటరి ఒంటెలాగుంది జాబిల్లి' - అని వర్ణించినవాడు

A. తిలక్ B. నండూరి C. శ్రీ శ్రీ D. సి.నా.రె.

13. అహల్య నవల రాసినవారు

A. ఓల్గా B. పాటిబండ్ల రజని C. ముప్పాళ రంగనాయకమ్మ D. కుప్పిలి పద్మ

14. పక్షి దౌత్యం నడిపిన కథ గల కావ్యం

A. మాలతీ మాధవం B. ప్రభావతీ ప్రద్యుమ్నం C. వసు చరిత్ర D. ఉత్తర హరివంశం

15. గొడవర్తి భాస్కర రావు కలం పేరు -

A. అజంతా B. ఎల్లోరా C. ఆత్రేయ D. గోరా

16. మెమోరాండమ్ ఆన్ మోడ్రన్ తెలుగు - పుస్తక రచయిత

A. గురజాడ అప్పారావు B. జయంతి రామయ్య C భద్రిరాజు కృష్ణమూర్తి D. గిడుగు రామమూర్తి

17. జలధి వేలా అంటే -

A. సముద్రం B. కెరటం C. చెలియలి కట్ట D. బుడగ

18. దిద్దుబాటు కథ మొదట అచ్చయిన పత్రిక -

A. ఆంధ్రభాషా సంజీవని B. మనోరమ C. ఆంధ్రభారతి D. కల్పలత

19. ఇటువంటి ధాతువు అకర్మకం

A. వ్యాపార ఫలాశ్రయాలు వేరైతే B. వ్యాపార ఫలాశ్రయాలు ఒక్కటైతే

C. ఫలంలేకుంటే D. ఫలాశ్రయం లేకుంటే

20. లక్షణ ను స్వీకరించడానికి ప్రధానకారణం -

A. వాచ్యార్థం చమత్కారంగా లేకపోవడం B. వ్యంగ్యం లేకపోవడం

C. వాచ్యార్థం కుదరకపోవడం D. లక్ష్యార్థం కుదరకపోవడం

21. ఆంధ్రరాజులు వారి పరిపాలనాకాలాన్ని తెలిపే పురాణం -

A. వాయుపురాణం B. అగ్నిపురాణం C. బ్రహ్మాండ పురాణం D. స్కాందపురాణం

22. రసాన్ని రసవదలంకారంగా చెప్పినవాడు -

A. భరతుడు B. భామహుడు C. దండి D. వామనుడు

23. 'హరి హరాజ గజాననార్క షడాస్యమాతృ సరస్వతీ '...... ఇందులో లేనివారు

A. లక్ష్మి B. సూర్యుడు C. బ్రహ్మ D. విష్ణువు

24. పగడాలు లోని ధ్వని పరిణామం -

A. వర్ణసమీకరణం B. సాదృశ్యం C. వర్ణలోపం D. లోపదీర్ఘతలు

25. గుణనిధి, సుకుమారుడు, శాలీనుడు, నిగమశర్మ – ఇందులో ఇమడని పాత్ర

A. గుణనిధి B. శాలీనుడు C. సుకుమారుడు D. నిగమశర్మ

26. 'రవ్వలు రాల్చెదన్ గరగరల్ పచరించెద నాంధ్రవాణికిన్' - అన్న కవి

A. శ్రీ శ్రీ B. జాషువా C సి. నా. రె. D. జంధ్యాల

27. ఈ రెండిటి కలయిక గర్భసంధి

A. బీజము, ఆరంభము B. బిందువు, యత్నము C. పతాక , ప్రాప్త్యాశ D. ప్రకరి, నియతాప్తి

28. చంద్రుడు నాయిక ముఖంలా ఉన్నాడు – ఇక్కడి అలంకారం -

A. ప్రతీపం B. ఉపమా C వ్యతిరేకం D. పరిణామం

29. సాంబ నిఘంటు కర్త -

A. పైడిపాటి లక్ష్మణ కవి B. గణపవరపు వేంకట కవి

C. మామిడి వేంకటాచార్యులు D. కస్తూరి రంగకవి

30. భయము పడె – భయపడె ఇక్కడ లోపించిన మువర్ణకం

A. కర్తృవాచకం B. భావార్థకం C. కర్మవాచకం D. ఏవీ కాదు

31. 'ముదితల్ నేర్వగరాని విద్యకలదే ముద్దార నేర్పింపగన్' – అని అన్నవారు

A. ముద్దుపళని B. చేమకూరవేంకటకవి C. బలిజేపల్లి D. చిలకమర్తి

32 ఆకాశమ్మది చీకటిల్లు ---- ఇందులోని తక్కిన గణాలు

A. స త త గ B. భ భ ర లగ C. న మ య వ D. జ జ జ ర

33. కోపముతో ప్రియుని తిరస్కరించి తర్వాత చింతించు నాయిక -

A. ఖండిత B. కలహాంతరిత C. విప్రలబ్ధ D. వాసక సజ్జిక

34. 'పెట్టుబడిదారీ పెనిమిటిని సర్ఫ్ లో నానబెట్టి పైనుండి కిందికి జాడిద్దాం' – అన్న కవయిత్రి

A. కుప్పిలి పద్మ B. మందరపు హైమవతి C. ఆదూరి సత్యవతీదేవి D. చల్లపల్లి స్వరూపరాణి

35. వ్యాకరణంలో ప్రథమైకవచనం లోపించడాన్ని భాషాశాస్త్రంలో ఏమంటారు -

A. ఆదేశ పదాంశం B. శూన్య పదాంశం C. అర్థశూన్య పదాంశం D. ఆగమ పదాంశం

36. అగ్నికి ఇది పర్యాయపదం కాదు -

A. అనలుడు B. పావకుడు C. హుతభుక్కు D. అనిలుడు

37. 'పొసగు ముత్తెపుసరుల్ వోహళించిన లీల' – అని కావ్యాన్ని నిర్వచించినవాడు -

A. పింగళిసూరన B. అడిదం సూరకవి C. రామరాజ భూషణుడు D. విన్నకోట పెద్దన

38. 7 సూర్య గణాలు 1 గురువు ఉండే పద్యం -

A. అంతరాక్కర B. ఉత్సాహం C. షట్పది D. ఆటవెలది

39. 'రెండు కళ్ళనుంచి చూపులు సూదుల్లా వచ్చి మాంసపు ముద్దలపై

విచ్చలవిడిగా తిరుగుతూ ఉంటాయి' - ఈపంక్తులు ఏ కవితాశాఖకు చెందినవి

A. దళితవాదం B. మైనారిటీవాదం C. స్త్రీవాదం D. అభ్యుదయవాదం

40. సరససాహిత్య లక్షణ చక్రవర్తి అని ఇతనికి బిరుదు -

A. సోమన B. గౌరన C. సింగన D. మారన

41. తూర్పుచాళుక్యుల మొదటి రాజధాని -

A. బెజవాడ B. వేంగి C. రాజమహేంద్రవరం D. పిఠాపురం

42. 'శంబూకుడు పెదాలమీది చిరునవ్వుతో రాముణ్ణి వధిస్తున్నాడు' – అని అన్నవారు

A. త్రిపురనేని రామస్వామి B. శివసాగర్ C. నార్ల వేంకటేశ్వర రావు D. ఎండ్లూరి సుధాకర్

43. గిన్నెలో పాలున్నాయి – ఇందలి లో ఈ అర్థంలో ఉంది

A. ఔపశ్లేషికం B. అభివ్యాపకం C. వైషయికం D. షష్ఠ్యర్థం

44. 'ఈ క్షోణిన్నిను బోలు సత్కవులు లేరీ నేటి కాలంబునన్' – ఇది ఎవరి రచన

A. శ్రీకృష్ణదేవరాయలు B. ప్రౌఢ దేవరాయలు C. శ్రీనాథుడు D. తెనాలి రామకృష్ణుడు

45. నన్నెచోడుని కుమారసంభవ కావ్యాన్ని మొదట ప్రకటించినవారు -

A. మానవల్లి రామకృష్ణ కవి B. వేటూరి ప్రభాకర శాస్త్రి

C. మల్లంపల్లి సోమశేఖర శర్మ D. రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ

46. బభూవ అనే రూపం భూ ధాతువు లిట్ లో ఈ వచనం లో ఉంటుంది

A. ప్రథమ ఏక B మధ్యమ బహు C. ఉత్తమ ఏక D. ఇవి అన్నీ

47 'కాపురమొచ్చిన కన్నె పాపాయి ఇల్లు కాళీచేసి వెళ్ళిపోయాడు' - అన్నకవి

A. దువ్వూరి B. నాయని C. బసవరాజు D. విశ్వనాథ

48. ముక్కిడి – ఇందులోని ఇడి ప్రత్యయానికి అర్థం -

A. క్త్వార్థం B. శత్రర్థం C మత్వర్థం D. అభావ ద్యోతకమత్వర్థం

49. బహువచన రు ప్రత్యయం ఏకవచనం గా కలది -

A. చీరు B. మారు C. కూతురు D. కోతురు

50. 2 వ పాదాంతంలో గురువు తప్పనిసరిగా ఉండవలసిన పద్యం -

A. మధ్యాక్కర B. ఆటవెలది C. తేటగీతి D. కందం

51. తిక్కన రసాభ్యుచిత బంధాన్ని మొదట గుర్తించిన వాడు -

A. జక్కన B. శ్రీనాథుడు C. కేతవరపు రామకోటి శాస్త్రి D. పింగళి సూరన

52. వండినన్ – ఇందలి ప్రత్యయం

A. చేదర్థకం B. ఆనంతర్యార్థకం C. తుమున్నర్థకం D. శత్రర్థకం

53. 'స్ఫురదరుణాంశు రాగ రుచి బొంపిరి వోవ ........' ఈ పద్యం ఎవరిది

A. నన్నయ B. నన్నె చోడుడు C. ఎర్రన D. నాచన సోమన

54. వక్రోక్తిని కావ్యజీవితం గా భావించిన వాడు -

A. రుద్రటుడు B. కుంతకుడు C. భామహుడు D. రుయ్యకుడు

55. 'విశ్వ శ్రేయః కావ్యమ్' అని ఆరంభించిన గ్రంథం -

A. సూత్రాంధ్ర వ్యాకరణం B. అహోబల పండితీయం C. ప్రతాప రుద్రీయమం D. ఆంధ్ర శబ్ద చింతామణి

56. 'కవులము మున్నటి రూల్సుకు కట్టువడము' - అన్నవారు

A. కొప్పరపు కవులు B. శ్రీ శ్రీ C. తిరుపతి వేంకట కవులు D. పఠాభి

57 షష్ఠ్యంతాలను మొదట రాసిన కవి -

A. తిక్కన B. ఎర్రన C. జక్కన D. నన్నె చోడుడు

58. వైనతేయుడు – ఇది

A. కృదంతం B. తద్ధితాంతం C సమాసం D. ఏదీకాదు

59. 'ఆలకింపుమయ్య ఆది హిందు , ఆలకింపుమయ్య ఆది యాంధ్ర' - అన్న కవి

A. జాషువా B.మంగిపూడి వెంకట శర్మ C. బోయి భీమన్న D. కుసుమ ధర్మన్న

60. శతలేఖిన్యవధాన పద్యరచన లో గొప్పవాడనని చెప్పుకొన్న కవి -

A. భట్టుమూర్తి B. చరిగొండ ధర్మన్న C. మాడభూషి వేంకటాచార్యులు D. పింగళి సూరన

61. అమీన్ ఖాన్ అంకితంపొందిన కావ్యం -

A. రాధామాధవం B. సౌభరిచరితం C. యయాతి చరిత్ర D. షట్చక్రవర్తి చరిత్ర

62. ఇది తొలితెలుగు సంకలన గ్రంథం

A. కవికర్ణరసాయనం B. వర్ణన రత్నాకరం C. చాటుపద్య మణిమంజరి D. సకల నీతి సమ్మతం

63. భాషా వ్యాకరణాంశాలను వస్తువుగా తీసికొని శతకం రాసినవారు -

A. విశ్వనాథ సత్యనారాయణ B. గిడుగు సీతాపతి C. బేతవోలురామబ్రహ్మం D. వంతరాం రామకృష్ణారావు

64. శాసన భాషలో వలపలగిలక ను దేనికి బదులుగా రాసేవారు -

A. షకారం B. ద్విత్వం C. రేఫ D. నకారం

65. వలదు – వద్దు కావడాన్ని ఏమంటారు -

A. వర్ణవ్యత్యయం B. వర్ణలోపం C. వర్ణసమీకరణం D. తాలవ్యీకరణం

66. ఈ శబ్దం ప్రథమా ద్వితీయా విభక్తులలో ఒక్కలాగే ఉంటుంది -

A. రామ B. జ్ఞాన C రమా D. జలముచ్

67. తిరుపతి వేంకటేశ్వరునికి అంకితమిచ్చిన కావ్యం -

A. మనుచరిత్ర B. సింహాసన ద్వాత్రింశిక C. ఆముక్త మాల్యద D. భోజరాజీయం

68. ఆగండి కొంచెం ఆలోచించండి – అనే నాటిక రాసినవారు -

A. ఆత్రేయ B. భమిడిపాటి C. యండమూరి D. గణేష్ పాత్రో

69. శివసాగర్ అసలు పేరు -

A. బద్దం భాస్కర రెడ్డి B. కె. యాదవరెడ్డి C. సత్యమూర్తి D. ఎ.బి. రాఘవాచారి

70. వ్యంజన అనుమానంలో అంతర్భవిస్తుందని చెప్పినవాడు -

A. అభినవ గుప్తుడు B. శ్రీశంకుకుడు C ఆనందవర్ధనుడు D. మహిమ భట్టు

71. ఇది చైతన్యస్రవంతి లో రాసిన నవల

A. చెలియలికట్ట B. అంపశయ్య C. జానకివిముక్తి D. చదువు

72. సంస్కృత కాదంబరికి ఇది అనువాద నవల

A. హేమలత B. మనోరమ C. మహాశ్వేత D. హిమబిందు

73. బంది పోట్లు కవిత రాసినవారు -

A. సావిత్రి B. ఓల్గా C. జయప్రభ D. శివసాగర్

74. 'ప్రాగ్విపశ్చిన్మతంబున రసము పేయి రెట్లు గొప్ప నవకథా ధృతిని మించి'- అన్న కవి

A. రాయప్రోలు B. జి.వి.సుబ్రహ్మణ్యం C. సి.నా.రె. D. విశ్వనాథ

75. 'ఓ రోరి అమీనోడ ఓ రోరి సర్కరోడ పదిలంగ ఉండుకొడకో కదిలింది ఎర్రదండు' – అన్న కవి

A. శివసాగర్ B. గద్దర్ C. వరవరరావు D. నిఖిలేశ్వర్